


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 27 | మే | 2024 | పేజీలు : 8




# సర్వం సిద్ధం...

- తీర్పు ఇవ్వనున్న ఉమ్మడి జిల్లాల ఓటర్లు
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కును వినియోగించుకోవచ్చు
- ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నమోదుపై అధికారులు నివేదనలు

- నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు
- ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ద్వారా ఓటింగ్ ప్రక్రియ
- ఉమ్మడి జిల్లాలో పోలింగ్‌కు పూర్తయిన ఏర్పాట్లు
- స్వేచ్ఛగా ఓటు వేసేలా పకడ్బందీ చర్యలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 26, మేజర్ న్యూస్ : వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కు ఓటర్లు తీర్పు ఇచ్చే సమయం అసన్నమైంది. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో అధికారులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద విధులు కేటాయించిన ఉద్యోగుల కు సామాగ్రి పంపిణీ చేశారు. దీంతో వారు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. అభ్యర్థులు 52 మంది బరిలో ఉన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాల ద్వారా ఓటింగ్ ప్రక్రియ ను ప్రత్యేక్షంగా పర్యవేక్షణ మిగతా 2లో..

## పోలింగ్ కేంద్రాలకు పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీ

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

8లో





## ఉప ఎన్నికకు సర్వం సిద్ధం చేశాం

గ్రాడ్యుయేట్స్ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ భావ్యష్ మిశ్రా

8లో

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలి


- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి
- ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

8లో



# సర్వం సిద్ధం...





మొదటి పేజీ తరువాయి..

చేయనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్లు అందుబాటులో ఉంచారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలు క్యూలైన్‌లో వేచి చూడకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించారు.

12 రకాల గుర్తింపు కార్డులతో...

ఓటరు గుర్తింపు కార్డు లేకుంటే 12 రకాల గుర్తింపు కార్డులు, ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించు కొనే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని అధికారులు తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ఆధార్ కార్డు,ఎంజిఎన్ ఆర్ఇజిఎ జాబ్ కార్డు, బ్యాంకు , పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు , కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ , పాన్ కార్డు , ఎన్పీఆర్ కింద ఆర్బీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు,, పాస్ ఫోర్టు, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పిఎస్యూలు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగుల కు ఫోటో తో జారీ చేసిన ఐడీ కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడీ కార్డులలో ఏదో ఒక దాని తో ఓటు వేయవచ్చునని అధికారులు తెలిపారు.

## తీర్పు ఇవ్వనున్న ఓటర్లు...

వరంగల్, ఖమ్మం , నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కు ఉమ్మడి జిల్లాల ఓటర్లు తీర్పు ఇవ్వ నున్నారు. జనగామ జిల్లా లో 23,419 మంది ఓటర్లు, హనుమకొండ జిల్లాలో 43, 729 మంది ఓటర్లు, వరంగల్ జిల్లాలో 43, 812 మంది ఓటర్లు,



మహబూబాబాద్ జిల్లాలో 34, 933 మంది ఓటర్లు, ములుగు , జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ని ఓటర్లు పోలింగ్ లో పాల్గొని తీర్పు ఇవ్వనున్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు...

ఉమ్మడి వరంగల్ , ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ను పురస్కరించుకొని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. వరంగల్ పోలిస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు




వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను ఈ నెల 27 తేది ఉదయ 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన చెప్పారు. ఈ సందర్భంగా బహిరంగ సభలు, ర్యాలీలు, నిషేదమని, ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమిగూడరాదని పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్లహద్దు ను దాటి ఓటర్లు తప్ప ఎవరు లోపలికి రాకూడదని తెలిపారు. ఎవరైనా యమ నిబంధన లను పాటించకుండా ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## హనుమకొండ జిల్లాలో 67 పోలింగ్ కేంద్రాలు...

హనుమకొండ జిల్లా లో మొత్తం 67 పోలింగ్ కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. జిల్లాలో మొత్తం 43, 729 మంది పట్టభద్రులైన ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. వీరి లో 25,739 మంది పురుష ఓటర్లు, 17,990 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న పిఓలు, ఏపిఓలు ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటించాలన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను సిల్ , స్టిక్కరింగ్ అంటించడం జాగ్రత్తగా చేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఇచ్చిన వయోలెట్ రంగు పెన్ను లను మాత్రమే బ్యాలెట్ పేపర్లో మార్క్ చేయడానికిఉపయోగించాలన్నారు. వేరే ఇంకు పెన్నులను వాడితే ఓటు చెల్లదని తెలిపారు. సెక్టార్ అధికారులు ఈసీఐ సూచిం చిన విధంగా అదనంగా ఇంకు పెన్నులను కలిగి ఉండాలని పేర్కొన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ అధికారులు, సిబ్బంది రిసెప్షన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ సంబంధించిన మెటీరియల్ బ్యాలెట్ బాక్స్‌లను అందచేయాలన్నారు. సెక్టార్ అధికారులు, ఏఆర్ఓ లతో కలిసి బ్యాలెట్ బాక్సులు, ఇతర పోలింగ్ సామాగ్రిని నల్గొండ లోని స్ట్రాంగ్ రూమ్ కు పోలీస్ భద్రత మధ్య చేరవేస్తారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.

వరంగల్ జిల్లాలో 59 పోలింగ్ కేంద్రాలు...

వరంగల్ జిల్లా 59 పోలింగ్ కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య తెలిపారు. 11 రూట్లు, 23 లోకేషన్ల ద్వారా 59 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రి చేరుకున్నట్లు చెప్పారు. ఎన్నికలలో 71 మంది పిఓలు, 71మంది ఏపిఓలు ,142 మంది ఓపిఓలు , 71 మంది మైక్రో అబ్జర్వులు , 11 మంది సెక్టోరల్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, పేపర్ బ్యాలెట్ ఓటింగ్ విధానం అర్థమయ్యే రీతిలో ఓటర్ల



కు తెలియ చేయాలన్నారు. ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత ఓటు నంబర్ తిరిగి అదే నంబర్ ఇతరులకు ఇవ్వ కూడదని అలా చేస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ , సిసి కెమెరాల ద్వారా ఓటింగ్ ప్రక్రియ ను ప్రత్యేక్షంగా పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి రెండు గంట లకు పోలింగ్ శాతం నమోదు పై సెక్టోరియల్ అధికారులు నివేదించాలని కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.







# కోటగుళ్లలో పూజలు నిర్వహించిన జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్

### గోశాల నిర్వహణ వేతనం అందజేత

గణపురం, మే 26 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం పరకాల వాస్తవ్యులు భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపేశ్వరునికి, నందీశ్వరునికి పట్టు వస్త్రాలు పూలమాలను సమర్పించారు. అదేవిధంగా గోశాల నిర్వహణలో భాగంగా పనివారికి రూ. 12, వేల వేతనాన్ని అందజేశారు. అనంతరం అర్చకులు నరేష్ డాక్టర్ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.










## ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.40 వేల ఆర్థిక సహాయం

చెన్నారావుపేట మే 26 (సూర్య మేజర్ న్యూస్): ఆటో డ్రైవర్ల కుటుంబాలకు చెన్నారావుపేట ఆటో యూనియన్ నాయకులు రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారు కట్టయ్య పల్లెకు చెందిన ఆటో డ్రైవర్ దుడ్డె శోభన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబానికి రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ఎదురబోయిన వీరమల్లు అనే ఆటో డ్రైవర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని మొత్తం రూ. 40వేలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు గుర్రపు బిక్షపతి, ఉపాధ్యక్షులు వైనాల రాజేష్, కార్యదర్శి జంగిలి సదయ్య, క్యాషియర్ కందిక శేఖర్, సలహాదారులు నాంపల్లి సంపత్, వంగపండ్ల రాజు, సభ్యులు మహమ్మద్ భాష, దుండి రంజిత్, గాండ్ల రాజేందర్, జంపాల భాస్కర్, సింగిరెడ్డి అనిల్, సుంకరి రాంప్రసాద్, ముదురుకోళ్ల బిక్షపతి, బండారి సత్యం, వల్ల ఉప్పలయ్య, హంస వీరేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.





## వేసవి అథ్లెటిక్స్ వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరాలు

### డివైఎస్ఓ సత్యవాణి

ఖానాపూర్ మే 26, మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న అథ్లెటిక్స్ క్రీడ శిక్షణ శిబిరం మరియు అయోధ్య నగర్ గ్రామంలో కొనసాగుతున్న వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరాలను జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టీవీ ఎల్ సత్యవాణి  సందర్శించడం జరిగింది.,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందజేస్తామని ప్రతి ఒక్కరూ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో స్టేడియం కబడ్డీ కోచ్ యాట రవికుమార్, అథ్లెటిక్స్ క్యాంప్ ఇన్చార్జ్ ఉరుసుల శేఖర్, వాలీబాల్ క్యాంప్ ఇంచార్జ్ వజ్జ రాజేష్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



## మృతిచెందిన బాల్యమిత్రుని కుటుంబానికి స్నేహితుల అండ

### 40వేల ఆర్థిక సహాయం



గీసుగొండ మే26 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ గ్రామానికి చెందిన చినగారి రాజు2004-2005 ఎస్ఎస్సి  బ్యాచ్ కు చెందిన వ్యక్తి అనారోగ్యంతో గత నెల 28న మృతి చెందగా మృతుని నెల మాషికం సందర్భంగా అతని బాల్యమిత్రులు అందరు కలిసి చినగారి రాజు కుటుంబానికి  40 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు. రాజు కుటుంబానికి  తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,ఏఅవసరం ఉన్న సాధ్యమైన సహాయం చేస్తామని ఆ కుటుంబానికి మనోధైర్యం ఇచ్చారు.కార్యక్రమంలో మిత్రులు వీరగొని దేవేందర్,పేర్ల శ్రవణ్, ఆకుల రుద్రప్రసాద్,తాటికొండ శివకుమార్,కందుకూరి కిరణ్, కంబాల సాంబరాజు,కోట రాజు, మేకల ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ జన్మదిన వేడుకలు



కేసముద్రం, మే 26 ,మేజర్ న్యూస్ (సూర్య):అవధూత దత్త పీఠాధిపతులు పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ 82వ,దినోత్సవ వేడుకలను దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు,దత్త భక్తుల, ఆధ్వర్యంలో కేసముద్రం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించి,బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం సుమారు 200 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెలిశాల దయానంద్,ఉప్పల ఏకాంతం,కొప్పుల శంకర్, లేగల విజయ భాస్కర్ రెడ్డి, ఉప్పల వంశీ కుమార్, గుగులోతు మోహన్, గుగులోతు విజయ్,శ్రీను, వీరన్న, భాస్కర్, రాజు, రాజేష్, విశ్వేశ్వర్, యాకయ్య, సోమేశ్వర్, తదితర దత్త భక్తులు పాల్గొన్నారు.

## రైలు నుండి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



కేసముద్రం,మే 26,మేజర్ న్యూస్ (సూర్య): గుర్తు తెలియని రైలు బండి నుండి పడి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం కేసముద్రం తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ల మధ్య డౌన్ లైన్ లో 427/14-16 మైలురాయి వద్ద చోటుచేసుకుంది.వరంగల్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 40 నుండి 45 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని మృతుడు రైలు బండి నుండి పడడం వల్ల తల పగిలి,కుడి చెయ్యి విరిగి ఇతర శరీర భాగాలకు బలమైన గాయాలై  డౌన్ లైన్ ట్రాక్ ప్రక్కన పడి అక్కడికక్కడే  చనిపోయినట్లు తెలిపారు. మృతుడు 5'5' ఎత్తు, ఎరుపు రంగు, గుండ్రని ముఖం, నల్లని-తెల్లని తల వెంట్రుకలు, గడ్డం మీసాలు కలిగి ఉన్నాడని,మృతుని ఎడమ చేయి పై నాన్న, కుడి చేయి పై అమ్మ అని పచ్చబొట్టు ఉన్నట్లు తెలిపారు. మృతుడు బ్లూ కలర్ జీన్స్ పాయింట్, గ్రే కలర్ ఫుల్ టీ షర్ట్, వైట్ కలర్ బనియన్ ధరించి ఉన్నాడని,మృతుని వివరాలు తెలియనందున మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీ నందు భద్రపరిచినట్లు ఆయన తెలిపారు.

# నల్గొండ  ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గాల

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-జిల్లా ఎన్నికల అధికారి  అద్వైత్ కుమార్ సింగ్**

**-డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్**




మహబూబాబాద్ ప్రతినిధి,మేజర్ న్యూస్ (సూర్య): నల్గొండ  ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజక వర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మే -27 న నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కొనసాగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని పట్టభద్రుల ఓటర్లు  వారి ఓటును సద్వినియోగం  చేసుకోవాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద  ఎలా ఓటు వేయాలనే  సమాచారాన్ని తెలిపే బ్యానర్ ను  ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేకమైన పెన్నును ఉపయోగించి ఓటు వేయవలసిందిగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు కలవని ప్రతి ఒక్క పట్టభద్రుల ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఓటు వేయవలసిందిగా పట్టభద్రుల ఓటర్లకు సూచించారు. ఆదివారం  ఫాతిమా హైస్కూల్ మహబూబాబాద్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్  కుమార్ సింగ్,అదనపు కలెక్టర్లు లోకల్ బాడీ, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ ల పర్యవేక్షణలో పోలింగ్ బ్యాలెట్ బాక్స్ లను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 18  మండల కేంద్రాలలో 36 పోలింగ్ కేంద్రాలకు  డివిజన్ కేంద్రాలైన  మహబూబాబాద్ లోని ఫాతిమా హైస్కూల్, తొర్రూరు లోని జిల్లా  పరిషత్ ప్రభుత్వ ఉన్నత  పాఠశాల లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారాపోలింగ్ కేంద్రాలకు పంపిణీ ఏర్పాట్లు  పూర్తి అయ్యాయి అని కలెక్టర్ అన్నారు.8 రూట్లలో 8 మంది సెక్టోరియల్ అధికారులను నియమించడం జరిగిందని,39 మంది  ప్రిసైడింగ్ అధికారులు , ఏపీవోలు, ఓపిఓలు 137 మంది పోలింగ్ అధికారులు,40 మంది మైక్రో  అబ్జర్వర్లను నియమించడం జరిగింది.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా పోలింగ్ స్టేషన్ల వారీగా పోలింగు మెటీరియల్స్ తో  సహా పోలింగ్ బ్యాలెట్  బాక్సులను పోలీస్ బందోబస్తు తో పోలింగ్ అధికారులకు కేటాయించిన  పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో మొత్తం ఓటర్లు 34,933 కాగా అందులో 22,948 పురుషులుగాను 11 985 స్త్రీలుగా ఉన్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు,మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి,మరియు పోలింగ్ అధికారులు సిబ్బందితోపాటు రెవెన్యూ యంత్రాంగం  ఉన్నారు.




# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి...!

**చెన్నారావుపేటలో రెండు పోలింగ్ బూత్ ల ఏర్పాటు**

**అడిషనల్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఫణి కుమార్**

**పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్**

చెన్నారావుపేట మే 26 (సూర్య మేజర్ న్యూస్): నేడు సోమవారం జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అడిషనల్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఫణి కుమార్ ఆదివారం తెలిపారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 153, 154 రెండు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెన్నారావుపేట మండలంలో మొత్తం 1697 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది ఎన్నికల సామాగ్రితో పోలింగ్ బూత్ లకు చేరుకున్నారని తెలిపారు. గ్రామాలలోని పట్టభద్రులు చెన్నారావుపేట మండల కేంద్రానికి చేరుకొని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన రెండు పోలింగ్ బూత్ లలో ప్రశాంతమైన వాతావరణంలో






తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీస్ సిబ్బందితో పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తును ఏర్పాటు చేసినట్లు చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ తెలిపారు.

# బ్యాంకులో గోల్డ్ మాయం




### - గోల్డ్ అప్రైజర్‌గా విధులు నిర్వహిస్తూ

### -బ్యాంకులోని కోటికి పైగా గోల్డ్‌ను కా గేసినట్టు సమాచారం

మంగపేట, మే 26, సూర్య(మేజర్ న్యూస్):ఏజెన్సీ ప్రాంతంలోని బ్యాంకులలో విధులు నిర్వహించే ఉద్యోగులకు.... ప్రజలు ప్రత్యేక గౌరవం ఇస్తారు. బ్యాంకు సార్ అంటే నే ఆ లెక్క వేరు ఉంటది. దీనిని అదునుగా తీసుకున్న రాజుపేట బ్యాంకులో విధులు నిర్వహించే గోల్ అప్రైజర్ ప్రజలను బురిడీ కొట్టించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి . వివరాలలోకి వెళ్తే మంగపేట మండలంలోని రాజుపేట బ్యాంకులో గోల్ అప్రైజర్ గా విధులు నిర్వహిస్తూ అందరితో సాన్ని హిత్యంగా ఉండి లక్షల రూపాయలు అప్పులు చేసి ఉడాయించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఆ ప్రబుద్ధుడు విధులు నిర్వహించే బ్యాంకు సమీపంలో గోల్ షాప్ నడిపిస్తూ తాను బ్యాంకులో గోల్ అప్రైజర్ అని చెప్పడంతో గోల్ కస్టమర్లు ఆ సార్ షాపుకు వెళ్లి గోల్ ఆర్డర్లు పెట్టి అడ్వాన్స్ లు కట్టగా అవి కూడా పట్టుకుని గోల్డెన్ చాన్స్ దొరికిందన్నట్టు జంప్ కావడంతో నెత్తి నోరు కొట్టుకుంటున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఇదంతా ఒక లెక్క అయితే, అతను విధులు నిర్వహించే బ్యాంకులో సుమారు ఒక కోటికి పైగా విలువ గల గోల్ మాయం చేసి కుటుంబంతో సహా జంప్ అయినట్టు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన వ్యక్తిని గోల్ అప్రైజర్గా పెట్టగా, ఇటీవల ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన లెక్కలు చూడటంతో గా ఈ బండారం మొత్తం బట్ట బయలు కావడంతో, బ్యాంకు అధికారులు పోలీసు స్టేషన్లో కాంప్లెయింట్ ఇవ్వగా స్థానిక ఎస్ ఐ రవి కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### అసలు ఎవరు ఆ సార్

ఆయనలో లేకున్నా, పేరులో 'ప్రశాంత'త ఉన్న ఆ సార్ ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట స్వస్థలం అయినట్టు సమాచారం. గతంలోనే ఆ సారు బెట్టింగ్స్ , తదితర వ్యసనాలతో ఆస్థి పాస్తులు అమ్ముకుని సర్వం పోగొట్టుకోగా అనంతరం కెనరా బ్యాంకులో అప్రైజర్ గా ఉద్యోగం రావడంతో విధులు నిర్వహిస్తు నమ్మకానికి అమ్మలాంటి వాడు అన్నట్టు అందరిని నమ్మించి అందిన కాడికి... మళ్లీ అందరి దగ్గర అప్పులు చేసి డబ్బులు పొగుచేసుకున్నట్టు పలువురు గుసగుస లాడుతున్నాడు. ఈ క్రమంలో బ్యాంకులోని గోల్ ని సైతం కాజేసి మొత్తం మూట కట్టుకుని జంప్ జలాన్ని కాగా బ్యాంక్ లో గోల్ పెట్టిన కస్టమర్లు తమ గోల్ వస్తదో రాదో అని తీవ్ర ఆందోళన చెందుతున్నట్టు తెలుస్తోంది.

### డబ్బులు తీసుకున్నట్టు పలువురు పిర్యాదు

రాజుపేట చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న పలువురు వడ్డీలకు మరియు చే...బదులు క్రింద ఆ సార్ కి డబ్బులు ఇచ్చి మోస పోయామని పోలీసులకు పిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. తమ బంగారం షాపు పెట్టుబడికి డబ్బులు కావాలని తీసుకుని తమని మోసం చేసారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం

పరకాల రూరల్ మే 26 మేజర్ న్యూస్: పట్టభద్రుల ఉప ఎన్నికల లో భాగంగా సోమవారం నిర్వహించే పోలింగ్ నడి కూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడికుడ మండలంలోని 14 గ్రామాలలో పట్టబద్రుల ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ లో ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హేమా నాయక్ నడి కూడ పంచాయతీ కార్యదర్శి సందీప్ మరియు ఎన్నికల సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాంఘీక సంక్షేమ గురుకులంలో దరఖాస్తులకు ఆహ్వానం

### ప్రిన్సిపాల్ జీ. కాళహస్తి

స్టేషన్ ఘనపూర్, మే 26,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జీ.కాళహస్తి ఒకప్రకటనలో తెలిపారు.పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 31 వరకు గురుకుల సొసైటీ వెబ్సైట్ టీటీటీ.టుటీట్చుజీట్చ్ఛి. జీ. లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఎంపీసీ,బైపీసీ,సీఈసీ,హెచ్ఈ సీ అలాగే ఒకేషనల్ గ్రూపులలో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.దరఖాస్తు కోసం ప్రతి అభ్యర్థి 100 రూపాయల రుసుము చెల్లించాలని చివరి తేదీ ఈ నెల 31 వరకు మాత్రమేనని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## నేడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు



చిట్యాల మే 26 మేజర్ న్యూస్: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏ ర్పాట్లు పూర్తి అయ్యాయని ఎమ్మెల్సీ ఎన్నికలు ఉదయం ఎనిమిది గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వహించబడతాయని తహ సీ ల్దార్ ఖాజా మొహీనుద్దీన్ ఎంపీ డీవో జయశ్రీ లు తెలిపారు. ప ట్టపదుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 52 మంది అభ్యర్థులు బరిలో ఉండగా మండలంలో 1553 పట్టభద్రుల ఓటర్లు ఉ న్నారని వారు చెప్పారు. పట్ట భద్రుల ఓటింగ్ వేసేందుకు మం డల కేంద్రంలోని రెండు పో లిం గ్ బూతులను ఏర్పాటు చే సిన ట్లు తహసిల్దార్, ఎంపీడీవో తెలిపారు పట్టభద్రుల ఎన్నికల నిర్వహణ కోసం పది మంది సి బ్బందిని నియమించారు. ఆది వారం మండల కేంద్రంలోని పో లింగ్ కేంద్రాలను తహసిల్దార్ ఖాజా మొయినుద్దీన్ ఎంపీడీవో జయశ్రీ సందర్శించారు ఈ కా ర్యక్రమంలో ఆర్ఐ భాస్కర్ల రా జు, పంచాయితీ కార్యదర్శి రవికుమార్ సిబ్బంది పాల్గొ న్నారు.



## ఘనంగా బీరప్ప కామరతిల కల్యాణం

### హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, మే 26,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని కురుమ సంఘం అద్వర్యంలో కురుమల ఆరాధ్యదైవం బీరప్పస్వామి కామరతి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరైన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఒగ్గు కళాకారులు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.బీరప్పస్వామిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే అక్కడికి వచ్చిన ఒగ్గు కళాకారులు,భక్తుల తో కాసేపు ముచ్చటించారు.కురుమలను బీరప్పస్వామి చల్లగా చూడాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం కురుమ సంఘపెద్దలు ఎమ్మెల్యేను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి,మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పోగుల సారంగపాణి, జిల్లా నాయకులు చింత కుంట్ల నరేందర్ రెడ్డి,బెలిదె వెంకన్న,బూర్ల శంకర్,తోట సత్యం,కురుమ సంఘం అధ్యక్షుడు మేకల మల్లేశం,సభ్యులు బండారి అయ్యాలు, పెద్ది వెంకటయ్య, ఉడుత రాజశేఖర్,గుంటి శ్యామ్,మీస కృష్ణ,ఫారం లింగయ్య,పెద్ది రాజయ్య,బండారి శంకర్,మేకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్

### డోర్నకల్ సీఐ బంధం ఉపేందర్ రావు



డోర్నకల్ మే 25 మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు డోర్నకల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని సిఐ బంధం ఉపేందర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. డోర్నకల్ పట్టణంలో ఎలాంటి ఆవంచనీయమైన సంఘటనలు జరగకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను సోమవారం 27వ తారీకు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 144 సెక్షన్ అమలు ఉంటుందన్నారు. పట్టణంలో బహిరంగ సభలు,ర్యాలీలు నిషేధం ఉంటుందని,ఎన్నికల పోలింగ్ కేంద్రాల చుట్టూ ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదని,పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల హద్దును దాటి గ్రాడ్యుయేట్ ఓటర్లు తప్ప ఎవరు లోపలికి రాకూడదని సూచించారు. మండల ప్రజలు ఈ విషయంపై దృష్టి సారించి అధికారులకు సహకరించాలని కోరారు.ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ బంధం. ఉపేందర్ రావు హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు శాతం పెంచాలి

### సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు

హనుమకొండ టౌన్, మే 26, మేజర్ న్యూస్ : ఆదివారం హనుమకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ గా, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు మాట్లాడుతు 2005లో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టంను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి అవగాహన కలిగించడానికి 2009లో సమాచార హక్కు పరిరక్షణ సమితి సంస్థను స్థాపించడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంగా 2009 నుంచి 2016 వరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల్లో ప్రజలకు చట్టంపై అవగాహన కలిగించెందుకు కమిటీలు వేసి విరిగా అవగాహన సదస్సులను నిర్వహించామని అన్నారు.2016 నుంచి 2020 వరకు సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 119 నియోజకవర్గాల్లో కమిటీలు వేసి విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించి . చట్టంపై అవగాహన పెంపొందించేందుకు సమాచార హక్కు పరిరక్షణ సమితి ర్యాలీలు, సదస్సులు సమావేశాలు, చర్చా వేదికలు నిర్వహించారు. 2020 నుంచి ఇప్పటివరకు సమాచార హక్కు పరిరక్షణ సమితి భారతదేశం జాతీయ చైర్మన్ గా వివిధ రాష్ట్రాల్లో కమిటీలు వేసి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు అని తెలిపారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి ప్రారంభించడానికి ముందు జల సాధన సమితి కార్యనిర్వాహణాధికారిగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ దుశ్చర్ల సత్యనారాయణ గారితో కలిసి జల పోరాటంలో పాల్గొన్నాను. నల్గొండ జిల్లా ప్రజలకు ఫ్లోరైడ్ భారీ నుంచి విముక్తి కల్పించాలని, తాగు, సాగు నీరు అందించాలని డిమాండ్ చేస్తూ నీటి కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు చేసిన పోరాటంలో పాల్గొన్నాను. నల్గొండ జిల్లా ప్రజలకు తాగు సాగునీరు అందించేందుకు ఫ్లోరైడ్ రహిత




జిల్లాగా మార్చేందుకు నా వంతు కృషి చేశాను. నాటి నుంచి ఇప్పటివరకు జలసాధన సమితి ముఖ్యకార్యనిర్వహణ అధికారిగా కొనసాగుతూనే సమాచార హక్కు పరిరక్షణ సమితి స్థాపించి దాని ద్వారా సేవలు అందిస్తున్నాను. 2009 నుంచి 2014 వరకు తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన ఆందోళనలో విరివిగా పాల్గొన్న డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు తెలంగాణ జేఏసీ కోఆర్డినేటర్ గా 2009 నుంచి 2014 వరకు ఒక సైనికుడిలా పనిచేశాను. తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రో. కోదండరాం గారి పిలుపుమేరకు స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనీ సకలజనుల సమ్మె, వంటావార్పు, సడక్ బంద్, మిలియన్ మార్చ్ , రైల్ రోకో వంటి కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులను యువకులను, మహిళలను అన్ని వర్గాల వారిని ఉద్యమంలో పాల్గొనేలా కృషిచేసాను అన్నారు.2009 నుంచి తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా కోశాధికారిగా పనిచేసి ఉద్యమంలో విద్యావంతులను భాగస్వామ్యం చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించాను. 2001లో తెలంగాణ వికాస సమితిలో సభ్యులుగా పనిచేస్తూ ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ పథకాల పై విస్తృతంగా అవగాహన కలిగించాను. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబదులు పాల్గొని ఓటింగ్ శాతం పెంచాలని కోరారు.ఈ కార్యక్రమం లో గాడిపెల్లి మధు ఉమ్మడి వరంగల్ జిల్లా కో - కన్వీనర్,ఉషారాణి రాష్ట్ర కన్వీనర్,దూడల సాంబయ్య దళిత బహుజన పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్, సమా రాామూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

ఆత్మకూరు :మే 26, (సూర్య న్యూస్): వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఆత్మకూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 89, 90 రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో పట్టభద్రులు 1898 ఓటర్లుగా నమోదు చేసుకోగా 89వ బూతులో 910 ఓట్లు 90వ బూతులో 988 ఓట్లు పోల్ అ య్యే విధంగా ఏర్పాటు చేశారు. . అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ( తహసిల్దార్ )జగన్ మోహన్ రెడ్డి పోలింగ్ కేంద్రాల్లో 12 మంది పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పూర్తి చేశారు పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుందని తెలియ జేశారు.. సీఐ క్రాంతి కుమార్ పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. పట్టభద్రులు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవీందర్రావు, రెవెన్యూ సిబ్బంది అశోక్ బి ఎల్ వో లు సాజిదా బేగం, రాంబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇసుక లారీలతో వాహనదారులకి ఇబ్బందులు

కన్నాయిగూడెం, మే26(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు, సింగారం ఇసుక క్వారీలకు వస్తున్న లారీలను రహదారిపై నిలపడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏటూరు నాగారం నుంచి తుపాకులగూడెం వచ్చే ద్విచక్ర వాహనదారులు,ప్రైవేట్ వాహనాలు,ఆర్టీసీ బస్సుల రాకపోకలకు ఇబ్బందులు పడటం జరుగుతుంది.రోజు వందల సంఖ్యలో ఇసుక క్వారీలకు వస్తున్న లారీలతో దుమ్ము లేవడంతో నానా ఇబ్బందులు పడటం జరిగిందని ఏటూరు గ్రామస్తులు ఇసుక క్వారీలను ఆదివారం అడ్డుకోవడం జరిగింది.ఏటూరు గ్రామంలో కొద్ది రోజుల క్రితం కారు డీకొని చిన్నారి మృతి చెందటం అందరికీ తెలిసిన విషయమే.ఇసుక క్వారీలకు వచ్చే లారీలను క్వారీకి సంబందించిన పార్కింగ్ స్థలాల్లో మాత్రమే పార్కింగ్ చేసేలే సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఏటూరు గ్రామస్తులు పేర్కొన్నారు.



## కొత్త ఆధార్ కార్డ్ తీసుకోవాల్సిన పని లేదు




హసన్ పర్తి, మే. 26, మేజర్ న్యూస్ : జూన్ 14 తర్వాత పాత ఆధార్ కార్డులు పనిచేయవంటూ జరుగుతున్న ప్రచారం తప్పని, అందులో నిజం లేదని ఆధార్ కార్డు నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. గత 10 ఏళ్లుగా ఆధార్ కార్డులో ఎటువంటి మార్పులు, చేర్పులు చేసుకోని వారు మాత్రమే ఆధార్ కార్డు అప్ డేట్ చేసుకుంటే సరిపోతుందని తెలిపారు. ఈ అప్డేషన్ కూడా ఉచితంగా జూన్ 14 వరకు చేసుకోవచ్చని సూచించారు. గడువు తర్వాత అప్డేట్ చేసుకోవాలంటే కొంత రుసుము చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పాత ఆధార్ కార్డులు అన్ని యధావిధిగా పనిచేస్తాయని తెలిపారు.

## పోలీస్ స్టేషన్లో భద్రత ఏర్పాట్లు పరిశీలన




పర్వతగిరి (మే 26 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్స్ 138 139లలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పరిశీలించారు ఈ సందర్భంగా భద్రత ఏర్పాట్లు గురించి తగు సూచనలు ఇచ్చారు పోలీస్ స్టేషన్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు గిరి ఎస్సై వెంకన్న పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తాడిచెర్లను చెరబట్టిన ఓసి భూతం

**దుమ్ము ధూళి తో దమ్ము దగ్గు రోగాలు**

**కానరాని పోల్యూషన్ కంట్రోల్ అధికారులు**

**భూ నిర్వాసితుల కడుపు కొట్టిన ఏఎమ్మార్**

**ఆంధ్ర నుంచి వచ్చి భూములు కోల్పోని వారికి ఎంప్లాయ్ కోడ్తో సమాన జీతం?**

**మైన్లో సీమాంధ్ర ఆధిపత్యమే ఎక్కువ**

**అధికారుల పర్యవేక్షణ లేమికి కారణం ఏమిటి..?**



మల్హర్, 26 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలో ఓసిపి బ్లాక్ 1 బొగ్గు గని తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ ఓసి భూతం చెరలో తాడిచెర్ల, కాపురం గ్రామాలను చెరబట్టింది. ఒకప్పుడు పచ్చని పంట పొలాలు, ప్రకృతి ఒడిలో అలలారే పచ్చని పంట పొలాలు నేడు బొందల గడ్డలుగా మారాయి. తమ సారవంతమైన భూములను దేశ అవసరాలకు అందజేస్తే ఉద్యోగాలతో పాటు తమ బతుకులు బాగుపడతాయని ఆశించిన నిర్వాసితుల ఆశలు అడియాశలే అయ్యాయి భూములు సేకరించి పదేళ్లు కావస్తున్నా ఉపాధి ఉద్యోగం ఇవ్వక పూట గడవక వచ్చిన పరిహారం కాస్త ఐస్ ముక్కల్లాగా కరిగి పోయాయి. ఎకర నుంచి 30 గుంటలు, 20,ఇరవై గుంటల భూమిని కోల్పోయిన పేద నిరుపేదలకు ఇటు ఉపాధి లేక, ఎలాంటి కూలి పనులు దొరక్క అల్లాడుతున్నారు.

### కాటేస్తున్న కాలుష్యం... నియంత్రణ చర్యలు శూన్యం

తాడిచెర్ల ఏఎమ్మార్ ఓసిపి భూతం వెదజల్లే దుమ్ము ధూళితో రోగాల బారిన పడుతూ జనం అల్లాడుతున్నారు ఓసీపీకి డేంజర్ జోన్ లో ఉన్న గృహాల సేకరణ చేయకుండా మరోవైపు ఓపెన్ క్యాస్ట్ యాజమాన్యం చేపట్టిన బ్లాస్టింగ్ దెబ్బలతో ఇండ్లు నెర్రెలు బారి కూలి నేలమట్టమవుతున్నాయి. మోతాదుకు మించి బ్లాస్టింగ్ చేయడం వల్ల బ్లాస్టింగ్ సమయంలో వెలువడే విష వాయువుల వాసనకు ప్రజలకు ఊపిరి సలపడం లేదు. తమ బాధలను అధికారులకు రాజకీయ నేతలకు చెప్పుకుంటే ముఖం చాటేస్తున్నారని భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను పట్టించుకునే వారు లేరా అంటూ ప్రశ్నిస్తున్నారు. మరో వైపు ఈ బొగ్గు గని ఏర్పాటుకు సుమారు 2400 ఎకారలా భూములు సేకరించి అట్టి పంట భూముల్లో సేకరించిన సమయంలో వేలాది వృక్షాలు మామిడి, జామాయిల్, టేకు, ఇప్ప, కానుగు తదితర వేల వృక్షాలు కనుమరుగై నేడు గ్రామ శివారు మొత్తం ఎడారిని తలపిస్తుంది. దుమ్ము ధూళి రాకుండా ఏఎమ్మార్ యాజమాన్యం చెట్ల పెంపకం చర్యలు చేపట్టాలని నిభందనలు ఉన్నప్పటికీ గత ఎనిమిది ఏళ్లుగా ఎన్ని మొక్కలు నాటారన్నది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. మొక్కలు నాటాల్సిన ఏఎమ్మార్ కంపెనీ మొక్కల పెంపకం చర్యలు కాగితాలకు, ఫోటోలకే పరిమితం అయ్యాయి. దీంతో గ్రామాంలో దుమ్ము ధూళి మరోవైపు ఎండ తీవ్రత వల్ల భారీ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యి గ్రామ జనం మొత్తం



అల్లాడుతుంది.

### కానరాని అధికారులు... ఏఎమ్మార్ ఇష్టారాజ్యం

భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాల్సిన అధికారులు ఆ ఊసే ఎత్తడం లేదు. మరో వైపు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కొందరు నిర్వాసితులు ఆందోళన కార్యక్రమాలు చేస్తే మాత్రం క్షణాల్లోనే పోలీసులు రంగప్రవేశం చేస్తు నిర్వాసితుల పై కేసులు నమోదు చేసి లాఠీలతో భయబ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానిక భూ నిర్వాసితుల వాపోతున్నారు.

### ఓసిలో ఇతర రాష్ట్రాల వారికే కొలువులు

భూ నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు చూపాల్సిన ఏఎమ్మార్ లో కొందరు అధికారులు తమ బందుప్రితికి, లేదా పైరవీలకే ప్రాధాన్యం ఇస్తూ నిర్వాసితుల కడుపు కొడుతున్నారని సమాచారం.తమ బంధువులకు అర్హత లేకున్నా సూపర్వైజర్లుగా చలామణి అవుతున్నారు. అనుభవం లేని వాళ్లను నియమించడం మైనింగ్ పట్ల అవగాహన లేని ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారిని రిక్రూట్ మెంట్ చేసుకోవడం వల్లే గత కొద్ది రోజులుగా వరుస ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.




భూ నిర్వాసితులకు హెల్పర్లు, డ్రైవర్లు, మెస్, క్యాంటిన్, బాత్రూమ్ లు క్లీన్ చేయడం లాంటి చిన్న చిన్న పనులు ఇచ్చి ఆంధ్ర ప్రాంత వారిని అర్హత లేకున్నా పెద్ద పెద్ద కొలువులో పెట్టుకుని ఇష్టారాజ్యంగా తన సామ్రాజ్యం సాగిస్తున్న పరిస్థితి ఉంటుందని స్థానికులు బహిర్గతంగా తమ ఆవేదన వెలిబుచ్చుతున్నారు.

చాలీచాలని వేతనాలే.. లేబర్ యాక్ట్ కు తూట్లే..

రెండు పంటలు పండే తమ సారవంతమైన భూములు దేశ అవసరాలకు ధారాదత్తం చేస్తే తమను కనీసం ఉద్యోగుల్లాగ చూడకుండా చాలీ చాలని వేతనాలతో వెట్టి చాకిరీ చేపిస్తూన్నట్లు పలువురు వాపోతున్నారు. విధుల్లో సైతం అధికారులు ఇష్టారాజ్యంగా దూషిస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయని పలువురు కార్మికులు బహిరంగంగా చర్చించుకుంటున్నట్లు సమాచారం. వేతనాలు మాత్రం లేబర్ యాక్ట్ చట్టాలకు తిలోదాకాలు ఇచ్చేలా ఉంది. ఇంత జరుగుతున్నా ఏఎమ్మార్ పై సంబంధిత అధికారులు మాత్రం ఇటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని కార్మికులు, ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

### ఆందోళన బాట పట్టనున్న నిర్వాసితులు నిరుద్యోగులు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తాము ఎకరం నుంచి 20 ఇరవై గుంటల భూమిని ఇచ్చి ధారాదత్తం చేశామని తమకు ఉద్యోగ కల్పనలో ఏఎమ్మార్ సంస్థ పూర్తిగా విఫలమైందని. తమ బతుకులు బుగ్గి పాలై అడుక్కతినే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు డేంజర్ జోన్ గృహాల సేకరణకు గత ప్రభుత్వం ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసి ఏడాది దాటి రెండేళ్ళు కావస్తున్నా అతిగతి లేదని బాంబు పేలుళ్ల వల్ల వెలువడే విష వాయువుల వల్ల రోగాల బారిన పడి ఇండ్లలో ఉండలేక పోతున్నామని తమకు న్యాయం జరిగేలా పెద్ద ఎత్తున భూ నిర్వాసితులు ఆందోళన బాట పట్టే అవకాశం సైతం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ఏఎమ్మార్ కంపెనీతో తాడో పేడో తేల్చుకునేందుకు పలువురు ప్రజా సంఘాల,రాజకీయ నాయకులు సిద్ధం అవుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా జిల్లా ఉన్నతాధికారులు సైతం ఈ విషయంలో భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలని పలువురు భూ నిర్వాసితులతో పాటు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో రాకేష్ రెడ్డిని గెలిపించాలి

## టీజీఏ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల రాజు

వేలేరు: మే 23 సూర్య న్యూస్ వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని టీజీఏ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల రాజు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పార్టీలకతీతంగా రాకేష్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలను చూసి ఓటు వేయాలన్నారు. సామాన్యమైన రైతుకుటుంబంలో పుట్టి అమెరికా బిట్స్ ఫిలానిలో గోల్ మెడలిస్ట్ సాధించి విలాసవంతమైన జీవితం గడిపే అవకాశం ఉన్న కన్నతల్లి తెలంగాణ రుణం తీర్చుకోవాలనే ఒక ద్రుడమయిన



సంకల్పంతోని తెలంగాణకు వచ్చి బడుగు బలహీన వర్గాల ప్రజాసమస్యలకోసం నిరంతరం ఒక రీసెర్చ్ స్కాలర్ గా అవతారమెత్తిన మరియు సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక అంశాల పట్ల సబ్జెక్టు ఉన్న నాయకుడు శ్రీ ఏనుగుల రాకేశ్ రెడ్డి గారికి పట్టభద్రులమంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ మరియు. చింతపండు నవీన్ అలియాస్. తీన్మార్ మల్లన్న. జర్ణలిస్టు ముసుగులో అక్రమాలకు అబద్ధాలకు నిలువెత్తు. రూపం కేరాఫ్ అడ్రసయిన తీన్మార్ మల్లన్నపట్టభద్రులమంతా ఓట్లతోని భౌతిక దాడి చేసి రాకేశ్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారినిఇలా త్రిపాఠి**

**ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి**

**7 రూట్స్ ద్వారా 17 పోలింగ్ కేంద్రాలకు**

**చేరనున్న పోలింగ్ సామాగ్రి**

**వాహనాల్లో సామగ్రితో కేంద్రాలకు వెళ్లిన సిబ్బంది**

**పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి**

**డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,**

**జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి**

ములుగు, సూర్య ప్రతినిధి మే 26 (మేజర్ న్యూస్): వరంగల్ – ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అధికారులను సూచించారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరంగల్ – ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు డిఆర్సి సెంటర్లో ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన ఏపీవో, పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరల్ జోనల్ అధికారులు పోలింగ్ లో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కలెక్టరేట్ లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సెంటర్లో 5 కౌంటర్లను ఏర్పాటు చేసి 17 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి 7 రూట్స్ ద్వారా 12 లోకేషన్ లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రిని తరలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలో జిల్లాలో 20 మంది పీవోలు, 20 మంది ఏపీవోలు, 40 మంది ఓపివోలు, 20 మంది మైక్రో అబ్జర్వర్లు, ఏడు రూట్లకు గాను తాహసిల్దార్, ఎంపీడీవో స్థాయి అధికారులను ఏడు సెక్టార్ జోనల్ అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశామని, మెటీరియల్ పరిశీలించుకున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లినట్లు తెలిపారు. 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పేపర్ బ్యాలెట్ ఓటింగ్ విధానం అర్థమయ్యే రీతిలో ఓటర్లకు తెలియపరచాలని పేర్కొన్నారు. ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత ఓటు నంబర్ తిరిగి అదే నంబర్ మళ్ళీ ఇంకొకరికి ఇవ్వకూడదని అలా ఇస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణిలు క్యూలైన్లో వేచి యుండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ. ముగిసిన తదుపరి మెటీరియల్ కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో చెక్ లిస్ట్ ప్రకారం అందచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఫారం 16, పిఓ డైరీ పక్కా గా వ్రాయాలని తెలిపారు. ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం నమోదుపై సెక్టోరియల్ అధికారులు నివేదిక ఇవ్వాలని, పోలింగ్ ముగిసిన తదుపరి పురుషులు, మహిళా ఓటర్లు పై నివేదిక ఇవ్వాలని పిఓలను ఆదేశించారు. సోమవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని రాత్రికి పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉదయం 7 గంటలకు ఏజంట్లు సమక్షంలో బ్యాలెట్ బాక్స్ పరిశీలించాలని, తదుపరి సీల్ వేసి పోలింగ్ ప్రారంభించాలని ఆమె స్పష్టం చేశారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్ధతిలో జరుగుతుందని, బహిర్గతం చేయడం నిషేదమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మారణాయుధాలు, నీళ్ల బాటిల్స్ నిషేదమని తెలిపారు. ఓటు హక్కు వినియోగంలో బాలేట్ ఫోటోలు తీయడం నేరమని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ పెన్ తో మాత్రమే నంబర్లు వేయాలని ఆమె సూచించారు. 27 తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. జిల్లాలోని పట్టబద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, కలెక్టరేట్ తాహసిల్దార్ శివకుమార్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, అప్పని జయదేవ్, సెక్టోరల్ జోనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పోలింగ్ కేంద్రాలకు పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీ

**జిల్లా ఎన్నికల అధికారి,**

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగాం మే26 మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 27న నిర్వహించే వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ ఉప ఎన్నికల పోలింగ్ కు సర్వం సన్నద్ధమైనట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఆదివారం జనగాం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ ల డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎంఎల్సీ ఉప ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం నిర్వహించిన కౌంటర్ లను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అలాగే ఎన్నికల సామాగ్రి పంపిణీ సరళిని నిశితంగా పర్యవేక్షించి, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలతో కూడిన బృందాల గురించి ఆరా తీశారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్ లను, ఓటింగ్ కంపార్ట్మెంట్ లను, ఇతర సంబంధిత ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బంది తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోలింగ్ అధికారులు, సిబ్బంది పోలింగ్ సామాగ్రిని సరిచూసుకోవాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని అత్యంత జాగ్రత్తగా పరిశీలించుకొని తీసుకెళ్లాలని వివరించారు. అదే విధంగా పోస్టల్ బాక్సులను తనిఖీ చేసి, పీఎస్ ల వారీగా తమకు కేటాయించిన వాటిని ఎంతో జాగ్రత్తగా తీసుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. సెక్టార్ అధికారులు (5), రూట్ అధికారులు ఐదుగురిని విధుల్లో కేటాయించినట్లు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన ప్రభుత్వ వాహనాల్లోకి పోలింగ్ సామాగ్రి తరలింపు ప్రక్రియను తనిఖీ చేసి, పోలింగ్ సిబ్బందితో పాటు ఎస్కార్ట్ వాహనాలతో సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారులు, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికకు సర్వం సిద్ధం




భూపాలపల్లి రూరల్ మే 26 ,మేజర్ న్యూస్ సూర్య : నేడు నిర్వహించే ఖమ్మం–వరంగల్–నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాసనమండలి పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశామని తెలిపారు.5 వాహనాల్లో పటిష్ఠ పోలీస్ భద్రత మధ్య పోలింగ్ మెటీరియల్ పోలింగ్ కేంద్రాలకు తరలించి నట్లు తెలిపారు. ఈరోజు ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానున్నదని, 4 గంటలకు ముగియనున్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్స్ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్దతిలో జరుగుతుందని, బహిర్గతం చేయడం నిషేదమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మారణాయుధాలు, నీళ్ల బాటిల్స్ నిషేదమని తెలిపారు. ఓటు హక్కు వినియోగంలో బాలేట్ ఫోటోలు తీయడం నేరమని ఆయన తెలిపారు. ఓటర్లు పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ పెన్ తో మాత్రమే నంబర్లు వేయాలని ఆయన సూచించారు. బరిలో 52 మంది అభ్యర్థులు ఉన్నారని తెలియజేశారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 7 మండలాలలో 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలియ జేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణిలు క్యూలైన్లో వేచి యుండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణ రావు, డిఆర్డీఓ నరేష్, సిపిఓ శామ్యూల్, మత్స్య శాఖ అధికారి అవినాష్, ఆర్డిఓ మంగిలాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్ పాల్గొన్నారు.